మంగళవారం । తెలంగాణ
05 మే 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు..

**సుల్తానాబాద్, మే 04 (నినాదం):** విద్యుత్ భద్రత వారోత్సవాలు సుల్తానాబాద్ ఏ ఈ కామని కిషోర్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని సాయిగార్డెన్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యుత్ కార్మికులు సేఫ్టీ హెల్మెట్, బెల్ట్ ఎర్త్ రాడు విధుల్లో కచ్చి తంగా వాడాలని పలువురు అధికారులు సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారి చేయవచ్చని అన్నారు. విద్యుత్‌కు సంబంధించిన ఏ ప్రమాద సూచన గమనించిన ఆలస్యం చేయకుండా పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ పెద్దపల్లి గంగాధర్, డి ఈ రాజబ్రహ్మాచారి, ఏ డి ఈ సుల్తానాబాద్ రామస్వామి, కాల్వ శ్రీరాంపూర్ ఏ డి ఈ రవీందర్, ఎస్ ఏ ఓ తిరుపతయ్య, ఏఈ కామని కిషోర్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ భద్రతా వారోత్సవాలు ప్రారంభం**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో మే 1 నుంచి 7 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ ఉత్తమ్ జాడే తెలిపారు. ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వర్షకాలంలో తడి పరికరాలను తాకరాదని, తెగిన వైర్లకు దూరంగా ఉండాలని సూచించారు. రైతులు మోటార్లు, పంపుసెట్లు సరైన ఎర్తింగ్‌తో వాడాలని, నాణ్యమైన వైరింగ్ తప్పనిసరి అన్నారు. విద్యుత్ పనులు స్వయంగా చేయకుండా నిపుణుల చేత చేయించుకోవాలని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## వ్యవసాయంలో మెలుకువలు పాటించాలి

### దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, భైంసా: మే 04 (నినాదం):** వ్యవసాయం లో మెలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి అన్నారు. సోమవారం దేగాం గ్రామం లోని రైతు వేదిక లో నిర్వహించిన ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు.రైతుల కోసం ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల కు సూచనలు ఇస్తూ, అనునిత్యం అందుబాటు లో ఉండాలన్నారు. కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



## చరిత్ర తిరగరాసిన బిజెపి...

- మూడు రాష్ట్రాల ఓటర్లు చారిత్రకమైన తీర్పునిచ్చా రు...
- మండల బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి...

**సుల్తానాబాద్, మే 04 (నినాదం):** 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి చరిత్ర తిరగరాసిందని , దాదాపు 20 ఏళ్ల తర్వాత బిజెపి పశ్చిమ బెంగాల్ పీఠం కైవసం చే సుకుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరె డ్డి, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ లు సం తోషం వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎ న్నికల్లో మూడు రాష్ట్రాలు పశ్చిమబెంగాల్ అ స్సాం పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి భారీ విజయం సాధించిన నేపథ్యంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యం లో సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, బిజెపి పార్టీకి చారిత్రకమైన తీర్పునిచ్చిన ఓటర్లకు బిజెపి శ్రేణులు ధన్యవా దాలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో ప్ర ధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ ని నాదం గట్టిగానే పనిచేసిందన్నారు. రానున్న రో జుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశా రు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చౌదరి మ హేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, చేత రాజు రమేష్, లంక శంకర్, కోశాధికారి రాజేంద్ర ప్రసాద్, ఎల్లంకి రాజు, శ్రీనివాస్, మహేందర్, ఏ గోలపు మల్లికార్జున్ గౌడ్, గజబింకార్ పవన్, చిట వేణి సదయ్య, కొల్లూరి సంతోష్, గుడ్ల వెంకటేష్, ఆగండ్ల గట్టయ్య, సంపత్, శేఖర్, గజ బీంకర్ పవన్, సోడా శ్రీనివాస్, మహేష్ పటేల్ పాటు అ ధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామికి ఘన అభిషేకాలు

**గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశేష పూజలు**



**కోహెడ, మే 4 (నినాదం)** మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం రామాలయంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.పురోహితులు డా. కోహెడ ప్రసాదరావు వైదిక విధానంలో పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృత అభిషేకం, మన్యుసూక్త అభిషేకం, షోడశోపచార పూజలు, గణపతి పూజ, మంటపారాధన, మంత్రపుష్పం, మంగళహా రతులు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలధారులకు భిక్షా విరాళాలు, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ మాలదారణ హిందూ సంస్కృతిలో కీలక భాగమని, ప్రేమ, శాంతి, సేవాభావాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా హిందువుల ఐక్యత బలపడుతుందన్నారు. ప్రజలందరూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఆయురా రోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిం చారు.భవిష్యత్తులో హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్య, వైద్యం, ఆధ్యాత్మిక రంగాల్లో విస్తృత సేవలు అందించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి, వలుస సుభాష్, వేముల వీరస్వామి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నక్క పరమేశ్వర రెడ్డి, హరి రవీందర్, యువసేన అధ్యక్షుడు మహమ్మద్ ఒవైజ్, ఆరె జగదీశ్, వేల్పుల శంకర్, గుగ్గిళ్ల కార్తీక్, భీమ్రెడ్డి జీవన్ రెడ్డి, గడిపే సుజిత్, కొనవేణి బాలకిషన్, బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బిజెపి నేతల సంబరాలు..



**జమ్మికుంట, మే 4 (నినాదం)** జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడాన్ని స్వాగతిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్ లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ అస్సాం రాష్ట్రంలో మూడు సార్లు, పుదుచ్చేరి లో రెండవ సారి అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుని, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా బిజెపి పార్టీ రెండు వందల సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న సందర్భంగా ఐదు రాష్ట్రాల్లో బీజేపీ కి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్, రోహింగ్యాల దొంగ ఓట్లతో గెలిచిన మమతాబెనర్జీ స్థానిక ప్రజలను, హిందు కుటుంబాల పై దాడులు చేస్తూ అభివృద్ధి కుంటుపడిందని మమతా బెనర్జీ పాలనతో విసిగిపోయిన ప్రజలు నరేంద్ర మోడీ గారి అవినీతి రహిత పాలనను నమ్మి బిజెపి కి పట్టం కట్టారని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు, ఈకార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కైలాసకొటి గణేష్, ఆదువాల శ్రీధర్, రాజేష్ ఠాకుర్, నిరూపరాణి, కేస స్వరూప, గుర్రం పరుశురాం, రాకేష్ ఠాకూర్, ఆకుల తిరుపతి, పోచయ్య, రాయబారపు సురేష్, కొండ్లే నగేష్, గంగాభవాని, ఇటుకాల స్వరూప, శ్రీవర్తి ప్రవీణ్, కనుమల్ల లక్ష్మి, సులోచన, యాంసాని సమ్మయ్య, ఎదులాపురం అశోక్, పంజాల అనిల్, అప్పాల రవిందర్, పోడేటి అనిల్, వెంకట్రాజం, ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో వర్క్ సైట్ స్కూల్

**సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సుజన, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్**



**రాజేంద్రనగర్ మే 4( నినాదం):** నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో వలస కార్మికుల పిల్లల కోసం దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్'ను సీఎంసీ కమిషనర్ సృజన, తో కలిసి సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ ప్రారంభించారు.తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ పాఠశాల ఏర్పాటైంది. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికుల పిల్లలకు రక్షణతో కూడిన నాణ్యమైన విద్యను, అందించడం జరుగుతుంది. ప్రస్తుతం 58 మంది పిల్లలతో ప్రారంభమైన ఈ కేంద్రంలో 'అక్షయపాత్ర' ద్వారా మధ్యాహ్న భోజనం, ప్రత్యేక టీచర్ల నియామకం జరిగింది. సిఎంసి కమిషనర్ సృజన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతో పాటు కమ్యూనిటీ డెవలప్మెంట్ ముఖ్యమని పిల్లల భద్రతకు సిఎంసి తరపున పూర్తి సహకారం ఉంటుందని ఆమె తెలిపారు. సైబరాబాద్ కమిషనర్ ఎం. రమేష్: మాట్లాడుతూ పిల్లలు నేరాల బారిన పడకుండా, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం కల్పించడం మన బాధ్యతని, సైబరాబాద్ వ్యాప్తంగా ఉన్న 100కు పైగా లేబర్ క్యాంపుల్లో ఇలాంటి వసతులు రావాలని కోరారు. రాజపుష్ప ఫౌండేషన్ ఈ పాఠశాలలను శాశ్వత ప్రాతిపదికన నడపడానికి ముందుకొచ్చింది. ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్, ఏడీసీపీ సుదర్శన్, నర్సింగి సర్కిల్ డిసి కృష్ణమోహన్ రెడ్డి,రాజపుష్ప ఎండి మహేందర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం

**కీసర డివిజన్లోని బాణసంచా కాల్చి, విజయోత్సవ ర్యాలీ**



**కీసర, మే 4, (నినాదం)** కీసర మండలం, భారతదేశంలోని మూడు రాష్ట్రాలైనటువంటి పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాలలో భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుపొందిన సందర్భంగా కీసర డివిజన్లోని ప్రధాన కూడలిలో బాణసంచా కాల్చి, విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా సెక్రెటరీ బోడ శ్రీనివాసరావు, గుండెబోయిన ఐలయ్య యాదవ్, కీసర మండల డివిజన్ 1 అధ్యక్షుడు కోలా బాలరాజు యాదవ్, జిల్లా బీసీ మోర్చా నాయకుడు దోబ్బల శ్రీశైలం, మహిళా మోర్చా అధ్యక్షురాలు శాలిని, ప్రధాన కార్యదర్శి ఉమారెడ్డి, ఏలూరు సత్యనారాయణ, అబ్రబోయిన జంగాలు, ఎల్ఐసి సత్యం, దుర్గం వేణు యాదవ్, బూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, చంద్రమౌళి చారి, చిక్కుడు సత్యనారాయణ, పెద్దులు, శ్రీనివాస్ యాదవ్, మురళి, బత్తుల కుమార్, నాగర్జున, పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. అదేవిధంగా పేరెడ్ గ్రౌండ్లో జరగబోయే మోడీ బహిరంగ సభకు కీసర మార్కెట్లో మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో కీసర మార్కెట్లో ప్రతి ఒక్కరిని కలిసి ప్రచారం చేయడం జరిగింది. కీసర మండలం నుండి భారీ ఎత్తున మహిళలు అదేవిధంగా పెద్దలు కులమతాలకు అతీతంగా పాల్గొనాలని సీనియర్ నాయకులు తెలియజేశారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు చేపట్టాలి..

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**పెద్దపల్లి రూరల్,మే 04(నినాదం):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ కుమార్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,రైతులు తమ ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలని సూచించారు.గాలులకు కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు,షామియానాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని,మాయిశ్చర్ యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హమాలీలు,వాహనాల కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ,మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలనీ,మే నెల చివరికల్లా 80 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రేమ యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచుతున్నామని, ప్రతి కేంద్రానికి అవసరమైన టార్పాలిన్ కవర్లు సరఫరా చేస్తున్నామని చెప్పారు.ఎండ తీవ్రత దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. హమాలీలు, వాహనాల కొరత లేకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సమన్వయంతో పని చేసి యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కాళిందిని,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల,మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌డిఓ కార్యాలయంలో 'ప్రజావాణి'

**రాజేంద్రనగర్, మే 4( నినాదం):** రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌డిఓ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములుతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 3 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. రెవెన్యూ భూ సంబంధిత సమస్యలపై, మున్సిపల్ పౌర సౌకర్యాల మెరుగుదలపై ,హౌసింగ్ ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లుతెలియజేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు..



## ఘనంగా మాశెట్టి అనిల్ జన్మదిన వేడుకలు

**మల్కాజిగిరి, మే 4 (నినాదం)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ గౌతమ్ నగర్ లో బీజేపీ గౌతమ్ నగర్ డివిజన్ కార్యదర్శి మాశెట్టి అనిల్ జన్మదిన వేడుకలను బీజేపీ, బిజెవైయం నాయకులు, పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అనిల్ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేయించి శాలువా తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, రానున్న కాలంలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం బిజెవైయం మేడ్చల్ జిల్లా నాయకులు ఈసం రాకేష్, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బల లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు.

**శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్, మే 4 (నినాదం)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మి నారాయణ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు గుబ్బల లక్ష్మీనారాయణకు సాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేశ్ యాదవ్, వేణు యాదవ్, మక్షుద్ భాయ్, కోలా శ్రీకాంత్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మైనంపల్లి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారం

**కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్**

**మల్కాజిగిరి, మే 4 (నినాదం)** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారం తో గౌతమ్ నగర్ డివిజన్ లోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో గత కొన్ని రోజుల నుండి కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు, పార్క్ లైన్ రోడ్ ఒకటి, సొసైటీ కాలనీ రోడ్డు టూ రోడ్డు సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం 29 లక్షల రూపాయల వ్యయంతో జరగబోతున్న పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్, నాయకులు మేకల రాము, కనుమల నాగరాజు, జన్నయ్య, విక్కీ, బాబు, కనక లక్ష్మి, యాదమ్మ యాదమ్మ, అన్నపూర్ణ సొసైటీ కాలనీవాసులు రమణారెడ్డి, దేవేందర్, లక్షణ్, రాజు ముదిరాజ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలకు వేర్వేరు జాబ్ కార్డులు!

- ఫీల్డ్ అసిస్టెంట్, ఏపీఓలపై చర్యలకు డిమాండ్..
- కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన 'పుట్టి సాగర్'



**నిర్మల్ ప్రతినిధి, మే 04 (నినాదం):** లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం అమలులో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ పుట్టి సాగర్ ఆరోపించారు. సోమవారం నిర్మల్ కలెక్టరేట్‌లో ఈ మేరకు అధికారులకు ఫిర్యాదు చేశారు.

**ఒకే కుటుంబంలో రెండు జాబ్ కార్డులు:**

వడ్యాల్ గ్రామానికి చెందిన ఎంచెట్టి శ్రీనివాస్ మరియు అతని భార్య ఎంచెట్టి లావణ్య పేరిట నిబంధనలకు విరుద్ధంగా రెండు వేర్వేరు జాబ్ కార్డులు సృష్టించారని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా ఒకే కుటుంబానికి ఒకే జాబ్ కార్డు ఉండాలనే నిబంధనను తుంగలో తొక్కి, అధికారులు వీరిద్దరికీ తలో కార్డు కేటాయించడంపై ఆయన మండిపడ్డారు.


**పని చేయకుండానే బిల్లుల డ్రా:**

ఎంచెట్టి శ్రీనివాస్ అసలు ఉపాధి హామీ పనులకే వెళ్లరని, అయినప్పటికీ ఏడాదికి 100 రోజులు పని చేసినట్లు చూపిస్తూ బిల్లులు డ్రా చేస్తున్నారని సాగర్ ఆరోపించారు. ఆయన భార్య లావణ్య కేవలం ఫోటో క్యాప్చర్ (ఫోటోలు తీయడం) బాధ్యతలు నిర్వహిస్తారని, కానీ భర్త శ్రీనివాస్ ఏ పని చేయకుండానే ప్రభుత్వ నిధులను కాజేస్తున్నారని వివరించారు. లక్ష్మణచందా ఏపీఓ ప్రమీల మరియు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**రికవరీ చేయాలని డిమాండ్**

ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన శ్రీనివాస్ నుండి ఆ సొమ్మును రికవరీ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించి అక్రమాలకు పాల్పడిన ఏపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్‌లను వెంటనే విధుల్లో నుండి తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన నిజమైన కూలీలకు న్యాయం చేయాలని వారు కోరారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి గెలుపు.. న్యాయవాదుల సంబరాలు..



**సుల్తానాబాద్, మే 04 (నినాదం):** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రా ష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించిన సందర్భం గా సుల్తానాబాద్‌లో న్యాయ వాదుల ఆధ్వర్యంలో బాలసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ము ఖ్యంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రజలు ధర్మం వైపు మొగ్గు చూపారని పేర్కొంటూ,భారత్ మా తాకీ జై", "జై శ్రీరామ్" నినాదాలతో హోరాహోరీగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి సి ఎ ఏ , ఎన్‌ఆర్సి వంటి చ ట్టాలకు ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మేకల తిరుపతిరెడ్డి, మాదూ రి ఆంజనేయులు, భూసరపు బాలకిషన్ ప్రసాద్, గుడ్ల వెంకటేష్, జోగుల రమేష్, బొబ్బిలి శ్యామ్ పటేల్, అంబాల నరసయ్య, దొడ్డిపల్లి సారయ్య, పడాల అంజయ్య, ఆసరి రమేష్, గాజుల పవన్, అశోక్ సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.